నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## స్పేడెక్స్ డాకింగ్

ఇస్రో చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఇస్రో 2024, డిసెంబర్ 30న సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది. ఈ మిషన్‌లో భాగంగా శాస్త్రవేత్తలు PSLV-C60 ద్వారా SDX01 (ఛేజర్), SDX02 (టార్గెట్) రెండు శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపించారు. స్పేస్ డాకింగ్ సాధించిన చైనా, రష్యా, అమెరికా తర్వాత నాలుగో దేశంగా భారత్ నిలిచింది.



# మొదటి 'అయుత్తయ' విన్యాసం ఏ దేశాల మధ్య జరిగింది?

**1. 2024, జూలైలో యునెస్కో వరల్డ్ హెరిటేజ్ కమిటీ 46వ సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో ఏ ఆలయాన్ని చిహ్నంగా ఎంచుకున్నారు?**
1) అక్షరధామ్ 2) ఛతర్‌పూర్
3) మాతేశ్వరి 4) విజయ్ విఠల్

**2. స్వలింగ సంపర్కం సమస్యను అధ్యయనం చేయడానికి 6 మంది సభ్యుల కమిటీని ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు?**
1) మహేష్ చంద్ర పంత్ 2) రాజీవ్ గౌబా
3) సవితా సక్సేనా 4) గీతా మిట్టల్

**3. కింది వాటిలో సరైనది?**
ఎ. 2024, సెప్టెంబర్‌లో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ భారత మొదటి వందే మెట్రో రైలును గుజరాత్‌లో ప్రారంభించారు
బి. ఈ రైలు గుజరాత్‌లోని అహ్మదాబాద్-భుజ్ మధ్య నడుస్తుంది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**4. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ 2024లో భారత ర్యాంక్ ఎంత?**
1) 7 2) 39 3) 32 4) 40

**5. 'శ్రేష్ఠ' పథకాన్ని ఏ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించారు?**
1) విద్యా మంత్రిత్వ శాఖ
2) వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ
3) సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ
4) నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ

**6. కింది వాటిలో సరైనది?**
ఎ. వార్షిక బహుళజాతి నౌకాదళ విన్యాసం 1995లో ప్రారంభమైంది
బి. దీని 2024 ఎడిషన్‌ను విశాఖపట్నంలో నిర్వహించారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**7. భారతదేశ మొదటి సౌర నగరం పేరు ఏమిటి?**
1) ఇండోర్ 2) జైపూర్
3) సాంచి 4) మోధేరా

**8. భారతరత్న పొందిన ఎంఎస్ స్వామినాథన్ గురించి సరైనది?**
ఎ. అతను దేశంలో హరిత విప్లవానికి పితామహుడిగా పేరుపొందారు
బి. మొదటి ప్రపంచ ఆహార బహుమతి, మొదటి ప్రపంచ వ్యవసాయ బహుమతిని కూడా పొందారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**9. 2024, జనవరిలో బిమ్‌స్టెక్ కొత్త సెక్రటరీ జనరల్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరించారు?**
1) సెంథిల్ పాండియన్
2) సుచెన్ క్రిస్టీన్ లిమ్
3) డా. రాజీవ్ షా
4) ఇంద్రమణి పాండే

**10. 2024, జనవరిలో 16వ ఫైనాన్స్ కమిషన్‌లో పూర్తికాల సభ్యులుగా నియమితులైనవారు?**
ఎ. అజయ్ నారాయణ్ ఝా
బి. అనీ జార్జ్ మాథ్యూ
సి. డా. నిరంజన్ రాజాధ్యక్ష
డి. సౌమ్య కాంతి ఘోష్
1) బి, సి, డి 2) ఎ, బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి

**11. 2024, జనవరిలో మొదటి 'అయుత్తయ' విన్యాసం ఏ దేశాల మధ్య జరిగింది?**
1) భారత్, కంబోడియా
2) భారత్, థాయిలాండ్
3) భారత్, లావోస్
4) భారత్, శ్రీలంక

**12. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన గురించి సరైనది?**
1) న్యూఢిల్లీలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనను ప్రధాని మోదీ ప్రారంభించారు
2) ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన అనేది కేంద్ర రంగానికి చెందిన కొత్త పథకం
3) ఈ పథకం పాక్షికంగా భారత ప్రభుత్వం ద్వారా నిధులు సమకూరుస్తుంది
4) సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖను ఈ పథకానికి నోడల్ మంత్రిత్వ శాఖగా నియమించారు

**13. నారీ శక్తి వందన్ చట్టాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రూపొందించారు?**
1) 105 2) 108 3) 104 4) 106

**14. సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఎక్కడ స్థాపించారు?**
1) ములుగు 2) వరంగల్
3) కరీంనగర్ 4) హనుమకొండ

**15. 'మేరీ మాటీ మేరా దేశ్' గురించి తప్పు ప్రకటనను గుర్తించండి?**
1) ఇది దేశ వ్యాప్త, ప్రజల ఆధారిత ప్రచారం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దీన్ని నిర్వహించారు
2) ఇది ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ప్రారంభ కార్యక్రమం
3) ఈ ప్రచారానికి ట్యాగ్‌లైన్ 'మిట్టీ కో నమన్, వీరోంకో వందన్'
4) ఈ ప్రచారాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహించాయి

**16. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. గ్లోబల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ 2024 హైదరాబాద్‌లో నిర్వహించారు
బి. దీని ప్రధాన థీమ్ 'మేకింగ్ ఏఐ ప్రతి ఒక్కరి కోసం పని చేయడం'
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**17. 'సహ్యోగ్ కైజిన్ 2024' సంయుక్త సైనిక విన్యాసాలు దేశంతో ఏ దేశానికి చెందిన కోస్ట్ గార్డుల మధ్య జరిగాయి?**
1) అమెరికా 2) న్యూజిలాండ్
3) ఆస్ట్రేలియా 4) జపాన్

**18. కింది వాటిలో సరైనది?**
ఎ. విన్యాసం భారత్ శక్తి 2024 అనేది త్రివిధ భారత బలగాల కాల్పులు, శీఘ్ర చర్య విన్యాసం
బి. రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో నిర్వహించారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**19. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో ఇండోర్‌తో పాటు ఏ నగరం మొదటి స్థానంలో నిలిచింది (మొత్తం మీద లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న వారి విభాగంలో)?**
1) ఆగ్రా 2) ప్రయాగ్‌రాజ్
3) సూరత్ 4) వారణాసి

**20. అయోధ్య రామ మందిరంలోని ప్రధాన ఐదు మండపాల్లో ఏ మండపాన్ని చేర్చలేదు?**
1) నృత్య మండపం
2) ప్రార్థనా మండపం
3) సభా మండపం 4) లక్ష్మణ మండపం

**21. 18వ లోక్‌సభలో అతిపిన్న వయస్కురాలైన మహిళా ఎంపీ ఎవరు?**
1) పుష్పేంద్ర సరోజ్
2) ప్రియాంక సింగ్
3) ప్రియా సరోజ్
4) సంజన జాతవ్

**22. 2024లో నాలుగు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎన్నికైన నూతన ముఖ్య మంత్రుల తప్పు జంటను గుర్తించండి?**



1) ఆంధ్రప్రదేశ్- చంద్రబాబు నాయుడు
2) సిక్కిం- ప్రేమ్ సింగ్ తమాంగ్
3) అరుణాచల్‌ప్రదేశ్- పెమా ఖండూ
4) ఒడిశా- నవీన్ పట్నాయక్

**23. దేశంలోని తొమ్మిది సంప్రదాయ భాషల్లో ఒకటిగా కింది ఏ భాషను గుర్తించాలని కేంద్రం నిర్ణయించింది?**
1) మైథిలీ 2) హిందీ
3) ఇంగ్లిష్ 4) పర్షియన్

**24. లేక్ విక్టోరియా గురించి సరైన వ్యాఖ్య?**
ఎ. ఇది ఆఫ్రికాలోని అతిపెద్ద సరస్సు, ప్రపంచంలో రెండో అతిపెద్ద మంచినీటి సరస్సు
బి. దీని తీరప్రాంతాన్ని ఆఫ్రికన్ ఖండంలోని నాలుగు దేశాలు పంచుకున్నాయి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**25. 'పద్మ అవార్డ్స్-2024'కు సంబంధించి సరైనది?**
ఎ. వీటిలో 5 పద్మ విభూషణ్, 17 పద్మ భూషణ్, 110 పద్మశ్రీ విజేతల పేర్లు ఉన్నాయి
బి. సామాజిక కార్యకర్త బిందేశ్వర్ పాఠక్‌కు మరణానంతరం పద్మ విభూషణ్ లభించింది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**26. కింది వాటిలో సరైనవి?**
ఎ. నారాయణపేట జిల్లాకు చెందిన బుర్రవీణ కళాకారుడు దాసరి కొండప్పకు పద్మశ్రీ లభించింది
బి. తెలంగాణ నుంచి ఐదుగురికి పద్మశ్రీ దక్కింది
సి. వెంకయ్య నాయుడు, చిరంజీవిలను రెండో అత్యున్నత పద్మ విభూషణ్ వరించింది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**27. జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి సరైనది?**
ఎ. దేశంలో ఏటా జనవరి 24న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తారు
బి. 2024 థీమ్ 'ఓటు లాంటిది ఏదీ లేదు, మేం కచ్చితంగా ఓటు వేస్తాం'
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**28. 69వ ఫిలింఫేర్ అవార్డ్స్‌లో ఉత్తమ చలన చిత్రం (ప్రసిద్ధమైన) అవార్డును ఏ సినిమా అందుకుంది?**
1) డంకీ 2) యానిమల్
3) ఆర్ఆర్ఆర్ 4) 12th ఫెయిల్

**29. కింది వాటిలో సరైనది?**
ఎ. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం ఏటా జనవరి 2న జరుపుకొంటారు
బి. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం 2024 థీమ్ 'వెట్‌ల్యాండ్స్ అండ్ హ్యూమన్ వెల్‌బీయింగ్'
1) ఎ 2) ఎ, బి 3) బి 4) ఏదీకాదు

**30. కింది వాటిలో సరైనది?**
ఎ. తెలంగాణ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు రాష్ట్రపతి శౌర్య పతకం (ప్రెసిడెంట్స్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ-పీఎంజీ) దక్కింది
బి. పోలీసులకిచ్చే అత్యున్నత సాహస పురస్కారమైన ఈ పతకానికి ఈసారి దేశ వ్యాప్తంగా ఎంపికైన ఏకైక పోలీస్ యాదయ్య కావడం విశేషం
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**31. హర్యానాకు చెందిన వినేశ్ ఫోగాట్ 50 కేజీల రెజ్లింగ్ ఫైనల్‌కు అనర్హురాలిగా ఎందుకు ప్రకటించారు?**
1) రెఫరీతో వివాదం కారణంగా
2) బరువు పరిమితికి మించి ఉండటం వల్ల
3) ఫైనల్లో ప్రత్యర్థికి ఓడిపోవడం వల్ల
4) గాయం కారణంగా

**32. కింది వాటిలో సరైనది?**
ఎ. మాదక ద్రవ్యాల సరఫరాను నియంత్రించడంలో భాగంగా దీనిపై ఫిర్యాదుల స్వీకరణకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ 'మానస్ (ఎంఏఎన్ఏఎస్-మాదకపదార్థ నిషేధ సూచన కేంద్ర)' పేరుతో టోల్ ఫ్రీ నంబర్ 1933ని ప్రారంభించింది
బి. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సాగయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు వీలుగా 'మ్యాప్ డ్రగ్స్' పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్, యాప్‌ను కేంద్రం రూపొందించింది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**33. ఎస్‌డీజీ ఇండెక్స్ నాలుగో ఎడిషన్‌ను ఎవరు ప్రారంభించారు?**
1) ద్రౌపదీ ముర్ము 2) మోదీ
3) సుమన్ బేరి 4) అమితాబ్ కాంత్

**34. దేశంలో యూనిఫాం సివిల్ కోడ్ (ఏకరీతి పౌర స్మృతి) బిల్లును ఆమోదించిన మొదటి రాష్ట్రం?**
1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
3) గోవా 4) ఉత్తరాఖండ్

**35. 'భారతరత్న'కు సంబంధించి సరైనవి?**
ఎ. ఈ అవార్డును 2024లో పీవీ నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్, ఎంఎస్ స్వామినాథన్‌లకు ఇచ్చారు
బి. ఇది భారత రిపబ్లిక్ అత్యున్నత పౌర పురస్కారం
సి. దీన్ని 1954లో స్థాపించారు
1) బి, సి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) ఎ, బి

**36. 'టామ్ టామ్ ట్రాఫిక్ ఇండెక్స్-2023' ప్రకారం అత్యధిక ట్రాఫిక్ జామ్ సమస్యలున్న ప్రపంచంలోని టాప్ 5 నగరాల్లో కింది ఏ నగరాన్ని చేర్చలేదు?**
1) లండన్ 2) టొరంటో
3) డబ్లిన్ 4) బెంగళూరు

**37. వాదన (ఏ)- సుప్రీంకోర్టు 'ఎలక్టోరల్ బాండ్ స్కీమ్' రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ రద్దు చేసింది**
**కారణం (ఆర్)- 'ఎలక్టోరల్ బాండ్ స్కీమ్' ఆర్టికల్ 19(1)(A)లో ఉన్న సమాచార హక్కును ఉల్లంఘిస్తుంది**
1) ఏ, ఆర్ సరైనవి. కానీ ఏ కు ఆర్ సరైన వివరణ కాదు
2) ఏ కాదు, ఆర్ సరైనది
3) ఏ, ఆర్ సరైనవి. ఏ కు ఆర్ సరైన వివరణ
4) ఏ సరైనది, ఆర్ కాదు

**38. 'ప్రజాస్వామ్య సూచిక-2023'కు సంబంధించి సరైనది?**
ఎ. దీన్ని 'ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్' విడుదల చేసింది
బి. దానిలో భారతదేశం 'లోపభూయిష్ట ప్రజాస్వామ్యం' కేటగిరీలో ఉంది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**39. కింది వాటిలో సరైనది?**
ఎ. గుల్జార్, జగద్గురు రాంభద్రాచార్య 58వ 'జ్ఞానపీఠ్'కు ఎంపికయ్యారు
బి. జ్ఞానపీఠ్‌ను మరణానంతరం కూడా ఇస్తారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**40. 'యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్-2024' (యువికా) ఏ సంస్థ కార్యక్రమం?**
1) ఇస్రో 2) నీతి ఆయోగ్
3) సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ
4) మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్

**ఇయర్ రౌండప్ 2024 బిట్స్**

**41. సైనిక విన్యాసం 'దోస్తీ'కి సంబంధించి సరైనది?**
ఎ. ఇది భారతదేశం, నేపాల్ మధ్య జరిగే ప్రధాన ద్వైపాక్షిక ఎక్సర్‌సైజ్
బి. దీని 16వ ఎడిషన్ పుణెలో జరిగింది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**42. కింది ఏ సంస్థలో మొదటి గతిశక్తి పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు?**
1) ఐఐఎం కలకత్తా
2) ఐఐఎం బెంగళూరు
3) ఐఐఎం షిల్లాంగ్
4) అహ్మదాబాద్

**43. విన్యాసం, పాల్గొనే దేశాల్లో సరైన జతలు ఎన్ని?**
ఎ. నోమాడిక్ ఎలిఫెంట్- భారతదేశం, మంగోలియా
బి. గరుడ శక్తి- భారతదేశం, ఇండోనేషియా
సి. శక్తి విన్యాసం- భారతదేశం, ఫ్రాన్స్
డి. ధర్మ గార్డియన్- భారతదేశం, జపాన్
1) ఒకటి 2) నాలుగు
3) మూడు 4) రెండు

**44. గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్-2024ను ఏ సంస్థ విడుదల చేసింది?**
1) వరల్డ్ బ్యాంక్
2) యూఎన్‌డీపీ
3) వరల్డ్ ఎకనామిక్ ఫోరం
4) వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్

**సమాధానాలు**

1-4, 2-2, 3-2, 4-2, 5-1, 6-2, 7-3, 8-3, 9-4, 10-4, 11-2, 12-3, 13-4, 14-1, 15-2, 16-3, 17-4, 18-3, 19-3, 20-4, 21-3, 22-4, 23-4, 24-1, 25-3, 26-4, 27-2, 28-4, 29-3, 30-3, 31-2, 32-3, 33-3, 34-4, 35-2, 36-4, 37-3, 38-3, 39-1, 40-1, 41-4, 42-3, 43-2, 44-3.

ప్రకాశ్,
ఏమర్స్ విల్
హైదరాబాద్

